క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మారం: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ధర్మపురిలోని ఎమ్మెల్యే ఎన్నికల కార్యాలయంలో శుక్రవారం శ్రీనివాస్‌తో పాటు యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆవుల వేణు, మండలంలోని చామనపల్లి మాజీ సర్పంచు పాలమాకుల ఉపేందర్ రెడ్డి, గోపాల్‌రావుపేట మాజీ సర్పంచు కనుకుంట్ల సుజాత శ్రీనివాస్‌రెడ్డి పార్టీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, సహకార సంఘాల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు పుస్కూరి రామారావు, నాయకులు నాడెం శ్రీనివాస్, ఆవుల మల్లేశం, ఎల్లాల చుక్కారెడ్డి, కొత్త మోహన్ పాల్గొన్నారు.

హమ్మయ్యా.. చెత్తను తొలగించారు



సిబ్బందితో చెత్తను తొలగిస్తున్న కమిషనర్

సాక్షి స్పందన

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయకాలనీలోని స్టార్‌మౌంట్ ఆస్పత్రి పక్కన వారంరోజులుగా పేరుకుపోయిన చెత్తను తొలగించారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ ఆదేశాలతో శుక్రవారం పారిశుధ్య విభాగం సిబ్బంది చెత్తను తొలగించారు. చెత్తను తొలగించకుండా పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్న తీరుపై 'సాక్షి'లో శుక్రవారం 'నిర్లక్ష్యానికి నిదర్శనం' శీర్షికతో ఫొటోస్టోరీ ప్రచురితమైంది. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ స్వయంగా పేరుకుపోయిన చెత్తకుప్పలను పరిశీలించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దగ్గరుండి సిబ్బందితో చెత్తను తొలగించారు. రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శానిటరీ సూపర్‌వైజర్ దయానంద్ ఉన్నారు.

పంటసాగు విధానంపై అవగాహన

కమాన్‌పూర్: మండలంలోని పేంచికల్‌పేటలో మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ కళాశాలకు చెందిన విద్యార్థులకు పంటల సాగు విధానంపై శుక్రవారం కేవీకే శాస్త్రవేత్త పిల్లి కిరణ్ అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన పలువురు ఆదర్శ రైతులకు విద్యార్థులను కేటాయించి వారికి పంటల సాగు విధానంపై వివరించనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ వెంకటేశ్, ఏవో ప్రమోద్‌కుమార్, ఉపసర్పంచ్ లింగాలకుమార్ తదితరులు పాల్గొన్నారు.


ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు



నూతన కమిటీకి సన్మానం

గోదావరిఖని: రామగుండం ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పిల్లి శివయ్యను శుక్రవారం ఎన్నుకున్నారు. స్థానిక మార్కండేయకాలనీలో జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా దబ్బెట శంకర్, కోశాధికారిగా గైక్వాడి రజనీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పిల్లి శేఖర్, పిడుగు కృష్ణ, గూళ్ల మల్లికార్జున్, జంగపల్లి కృష్ణ పాల్గొన్నారు.

వాహన తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

జూలపల్లి/ఎలిగేడు: అసెంబ్లీ ఎన్నికలకు శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో వాహనాను తనిఖీ చేస్తున్నారు. జూలపల్లి, ఎలిగేడు మండలాల్లో ఎస్సై వెంకటకృష్ణ, కేంద్ర రిజర్వ్ పోలీసుల సహకారంతో వాహనాలను శుక్రవారం తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన అనుమతి పత్రాలు, వస్తువులకు సరైన రుజువు ఉండాలని సూచించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం చేసుకోవాలని, ఎన్నికల నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

'ఓటింగ్ శాతం పెంచుదాం'



జ్యోతినగర్: ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో అవగాహన కల్పిస్తున్న కళాబృందం



పాలకుర్తి: జయ్యారంలో అవగాహన

జ్యోతినగర్: 'అన్నా, అక్కా.. అందరం ఓటేద్దాం.. ఓటింగ్ శాతాన్ని పెంచుదాం' అని సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఆలపించిన ఓటరు అవగాహన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో శుక్రవారం కళా బృందం ప్రదర్శన నిర్వహించారు. మెప్మా సీవో రజనీ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు పద్మ, దయా నర్సింగ్, రాజనర్సు, రవీందర్, స్వప్న, సరిత, స్నేహ, శ్వేత, అంగన్‌వాడి టీచర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

ఫెర్టిలైజర్‌సిటీ: ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారథి కళాకారులు శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం కొత్తగేట్‌లో ఓటు ప్రాధాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో స్వరూపారాణి, సూపర్‌వైజర్ పుష్పలత, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈదునూరి పద్మ, దయ నర్సింగ్, జనగామ రాజనర్సు, జిన్న రమాదేవి, అంగన్‌వ్వాడీ కార్యకర్తలు శైలజ, సునీత పాల్గొన్నారు.

పాలకుర్తి మండలంలో..

పాలకుర్తి: మండలంలోని కొత్తపల్లి, రామారావుపల్లి, పుట్నూర్, జయ్యారం, గుడిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం ఆటపాటలతో చైతన్యం కలిగించారు. పాలకుర్తి ఎంపీడీవో లలిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయ, సువర్ణ, రాష్ట్ర సాంస్కృతిక కళాకారులు కోండ్ర వెంకన్నగౌడ్, ఇల్లందుల మల్లేషం, నారగోని సరిత, బుర్ర శంకర్, వేల్పుల సుధీర్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలి



కండువా కప్పుతున్న పుట్ట మధు

కమాన్‌పూర్: మంథని నియోజకవర్గంలో ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తున్నారని బీఆర్‌ఎస్ మంథని అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మండలంలోని పేంచికల్‌పేట, కమాన్‌పూర్ గ్రామాలకు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లేని పథకాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మంథనిలో 7న జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీపీ రాసకొండ లక్ష్మి, సర్పంచ్‌లు నీలం సరిత, బొల్లపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్, ఎంపీటీసీలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, ఏఎంసీ వైస్‌చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, నాయకులు ఇనగంటి రామారావు, గడుప కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని సీతంపల్లిలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానించారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న ప్రశాంత్ రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదేనని పెద్దపల్లి ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పురుషోత్తం, ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి, మాజీ ఎంపీపీ కొట్టె సుజాత, పీఏసీ మాజీ చైర్మన్ కొట్టె సమ్మయ్య, రవీందర్, రాయమల్లు, తిరుపతి, కుమార్, సరిత పాల్గొన్నారు.

ప్లకార్డులతో ప్రదర్శన..

కూనారంలో దాసరి ప్రశాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తుండగా కొందరు యువకులు శాంతియుతంగా ప్లకార్డులు ప్రదర్శించారు. డబుల్‌బెడ్ రూం ఇల్లు, ఇంటికో ఉద్యోగం, పోడుభూముల పట్టాలు, కొత్తరేషన్‌కార్డులు, దళితబంధు అర్హులందరికీ ఇవ్వలేదని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శ్రీనివాస్ బందోబస్తు నిర్వహించారు.

'దాతలూ దయచూపండి'కి స్పందన



చెక్కు అందజేస్తున్న వాయుతేజ ప్రతినిధులు



నగదు అందజేస్తున్న అంజలి స్నేహితులు

సాక్షి స్పందన

ఓదెల: మండలంలోని కొమిర గ్రామానికి చెందిన నాగపురి శ్రీనివాస్ పక్షవాతంతో మంచానికి పరిమితమయ్యాడు. ఈ మేరకు శుక్రవారం 'సాక్షి'లో 'దాతలూ దయచూపండి' అని ప్రచురితమైన కథనానికి కరీంనగర్‌కు చెందిన వాయుతేజ్ డెవలపర్స్ కంపెనీ స్పందించింది. చైర్మన్ శ్రీకాంత్‌యాదవ్, ఎండీ మల్లేశ్ అందజేసిన రూ.20వేల చెక్కును కంపెనీ ప్రతినిధులు కొమిరకు వెళ్లి అందజేశారు. అలాగే శ్రీనివాస్ పెద్ద కూతురు అంజలి మిత్రులు శిరీష, సంధ్య, సాహితి, అఖిల కలిసి జమచేసిన రూ.17వేలు బాధితుడి కుటుంబానికి అందజేశారు. సాయం అందించిన కంపెనీ చైర్మన్, ఎండీలకు శ్రీనివాస్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్ పరీక్షలు



పరీక్షలు చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కోల్‌సిటీ: గోదావరిఖని జవహర్‌నగర్‌లోని సింగరేణి స్టేడియంలో శుక్రవారం ఉదయం రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్‌కు ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 80 మందికిపైగా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తానిపర్తి విజయలక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషాతోపాటు క్లబ్ సీనియర్ ప్రతినిధులు బంక రామస్వామి, తానిపర్తి గోపాల్‌రావు, తిలక్ చక్రవర్తి, మనోజ్‌కుమార్ అగర్వాల్, టెక్నీషియన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ 'కాంగ్రెస్ కోసం పదిహేనేళ్లు కష్టపడ్డా'

ధర్మారం: కాంగ్రెస్ పటిష్టత కోసం 15ఏళ్లు కష్టపడినా.. తగిన గుర్తింపు ఇవ్వనందునే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఆవుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన తర్వాత పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కృషిచేస్తానన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, నాయకులు ముత్యాల బలరాం రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పుస్కూరి రామారావు పాల్గొన్నారు.

✦ ఉచిత వైద్య శిబిరానికి స్పందన

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్న పూసాలలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ శ్రీజ ప్రారంభించారు. శుక్రవారం ఆదర్శనగర్‌లో ఉచితంగా రక్తం, మూత్ర పరీక్షలు నిర్వహించారు. కాలనీలో మూడు డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కాగా చుట్టుపక్కల పిచికారీ చేయించినట్లు గర్రెపల్లి పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

✦ సెల్‌ఫోన్ అప్పగింత

జూలపల్లి: మండలంలోని చీమలపేటకు చెందిన ఎముండ్ల అశోక్ జూలపల్లికి సొంత పనులకు వచ్చి వెళ్లున్న క్రమంలో పెద్దాపూర్, చీమలపేట గ్రామాల మధ్యలో సెల్‌ఫోన్ పడిపోయింది. ఎంత వెతికినా దొరక్కపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో కేసు నమోదు చేసి గుర్తించి అశోక్‌కు అందజేశారు. ఎస్సై వెంకటకృష్ణ ఉన్నారు.

✦ క్షీరాభిషేకం

ధర్మారం: మండల కేంద్రంలో శుక్రవారం దళిత నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. నాయకులు పాక వెంకటేశం, దేవి రాజలింగయ్య, బొడ్డు రాములు, జాడి రాజయ్య, పెరుక భానేష్, గందం నారాయణ, దేవి వంశీ పాల్గొన్నారు.

✦ కాంగ్రెస్‌లో చేరికలు

రామగిరి: మండలంలోని కల్వచర్ల, ఆదివారంపేట, చందనాపూర్ గ్రామాలకు చెందిన పలువురు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. కల్వచర్లలో దాసరి మనోజ్, మామిడి హరీశ్ ఆధ్వర్యంలో 30మంది పార్టీలో చేరారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పార్టీలోకి ఆహ్వానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతియాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సారయ్య, సందీప్, రామస్వామి, శంకర్, శ్రీనివాస్, శ్రీనివాస్, సందీప్, మొగిళి, శ్రావణ్, సూరం లక్ష్మణ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

✦ స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీ ఫిరాయింపు

కాంగ్రెస్‌లో రెండు పర్యాయాలు పార్టీ మండల అధ్యక్ష పదవికి అవకాశం కల్పించినా.. పార్టీపై విమర్శలు చేయడం ఆవుల శ్రీనివాస్‌కు తగదని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. పార్టీ డీసీసీ ప్రధాన కార్యదర్శులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, లావుడ్య రూప్లానాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశంగౌడ్, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి పాల్గొన్నారు.

✦ పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ధర్మారం: తపాలా కార్యాలయంలో ప్రజలకు కల్పిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి పసునూరి ప్రభాకర్ కోరారు. ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లిలో శుక్రవారం డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. సర్పంచ్ ప్రేమలత, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, ఎస్‌పీఎం రవికుమార్, ఎంవో కుమారస్వామి, బీపీఎం సంజీవరెడ్డి పాల్గొన్నారు.

✦ నాలుగేళ్లలో మంథని అభివృద్ధి

మంథని: అభివృద్ధి అంటే తెలియని మంథని ప్రాంతానికి, కేవలం నాలుగేళ్లలో అభివృద్ధిని పరిచయం చేసిన నాయకుడు పుట్ట మధు అని బీఆర్‌ఎస్ నాయకుడు కొమ్మిడి భూమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి అన్నారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బక్కయ్య, నాయకులు కొలిపాక సత్తయ్య, గట్టు శివశంకర్, రొడ్డ రాజమల్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలి

సుల్తానాబాద్: ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలత అన్నారు. పట్టణంలోని మూడోవార్డుతో పాటు పలు వార్డుల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పల్లా అపర్ణ, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక కౌన్సిలర్లు జ్ఞానేశ్వరి, మమత, అరుణ, కోఆప్షన్ సభ్యులు సాజిద్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం

జూలపల్లి: మండలంలోని నాగులపల్లెలో ఎమ్మెల్యే దాసరికి మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించి ఓటు అభ్యర్థించారు. మండలంలోని కుమ్మరికుంటలో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ సర్పంచ్ సంతోష్‌రావు, ఎంపీటీసీ మల్లేశ్‌యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. పెద్దాపూర్‌లో ప్రచారం చేశారు.

ఆలోచనతో ఓటు వేయాలి

రామగిరి: ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు నోట్ల సంచులతో గ్రామాలకు వచ్చి ఆగమాగం చేస్తారని, ఆగమాగం కాకుండా ఆలోచనతో ఓటు వేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శెంకేశి రవీందర్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ మ్యాదరబోయిన కుమార్ అన్నారు. మండలంలోని కల్వచర్ల, లొంకకేసారం, సెంటినరీకాలనీ, లద్నాపూర్ గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

ఓడేడ్‌లో..

ముత్తారం: మండలంలోని ఓడేడ్‌లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం

ఓదెల: గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని ఓదెల ఏపీఎం లతమంగేశ్వరి అన్నారు. మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. దళారులను ఆశ్రయించకుండా నేరుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. రైతులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

'బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు'



స్వాగతం పలుకుతున్న నాయకులు

ఓదెల: ప్రజావ్యతిరేకపాలన ప్రభుత్వాన్ని గద్దెదించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణరావు అన్నారు. మండలంలోని హరిపురంలో శుక్రవారం గడపగడపకూ ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరిట సామాన్య ప్రజానీకాన్ని మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా వివరించారు. పలువురు ఆయా పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, జిల్లా నాయకులు చీకట్ల మొండయ్య, పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్యయాదవ్, నాయకులు చింతిరెడ్డి విజేందర్‌రెడ్డి, గుండేటి శ్రీనివాస్, ఎడవెల్లి జైపాల్ రెడ్డి, దేవిడి శ్యాంరెడ్డి, తీర్థాల వీరన్న, ముద్దమల్ల రమేశ్, రమణరెడ్డి పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన కాంగ్రెస్‌తో సాధ్యం

సుల్తానాబాద్: పేదరిక నిర్మూలన కాంగ్రెస్‌తో సాధ్యమవుతుందని కాంగ్రెస్ పెద్దపల్లి అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శుక్రవారం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పడాల శ్రీరాములుగౌడ్, మాదూరి ఆంజనేయులు పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సీనియర్ నాయకులు బిరుదుకృష్ణ, ప్రకాష్‌రావు, మహేందర్, అన్నయ్యగౌడ్, కుమార్ కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి అబ్బయ్యగౌడ్, గరిగె శ్రీనివాస్, ముస్త్యాల రవీందర్, మురళి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

పెద్దపల్లి మండలం కాసులపల్లికి చెందిన బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్‌లు ఇనుగాల తిరుపతిరెడ్డి, యాంసాని మహేందర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మయ్య బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరారు.

ఎలిగేడు: సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లి, చిన్నబొంకూరు, గర్రెపల్లి, ఎలిగేడుకు చెందిన పలువురు, జూలపల్లి మండలం వెంకట్రావుపల్లికి చెందిన యూత్ సభ్యులు కాంగ్రెస్‌తో చేరారు. ఎలిగేడు మండలం శివపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు సమక్షంలో పార్టీలో చేరారు.

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యేవిజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాసులపల్లి మాజీ సర్పంచు ఇనుగాల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు పార్టీలో చేరారు.

మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం



మాట్లాడుతున్న దాసరి ఉష

సుల్తానాబాద్‌రూరల్: బీఎస్పీ అధికారంలోకి రాగానే మహిళలకు రూ.5లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష అన్నారు. బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి నుంచి అంతడుపుల రాజేశ్వరి, దుబ్బాసి లక్ష్మి, జెట్టి ప్రేమలత, అంతడుపుల శారద పార్టీలో చేరారు. మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి బాబు, మండల అధ్యక్షుడు బోయిని రంజిత్, మండల కోశాధికారి అల్లపు చంద్రశేఖర్, మండల కార్యదర్శి యాదాసి రమేశ్, నాయకులు రమేశ్, సాగర్ పాల్గొన్నారు.

బీఎస్పీ ప్రచారం

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో బీఎస్పీ నాయకులు మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొమురయ్య మట్లాడుతూ బహుజన బిడ్డ, విద్యావంతురాలు, పేదోళ్ల కష్టాలు తెలిసిన నాయకురాలు పార్టీ పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉషను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు మలారపు మల్లేశం, కట్ల రాజేశం, అమిరిశెట్టి రాజిరెడ్డి పాల్గొన్నారు.

పతుల కోసం సతుల ప్రచారం



ప్రచారంలో ఎమ్మెల్యే దాసరి సతీమణి పుష్పలత



విజయరమణారావు సతీమణి పావని

సుల్తానాబాద్‌రూరల్: పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల సతీమణులు సుల్తానాబాద్ మండలంలోని గ్రామాల్లో పోటీగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ పెద్దపల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి పుష్పలత తన అనుచర వర్గంతో ఇంటింటా తీరుగుతూ తన భర్తకు ఓటు వేయాలని అభ్యర్థిస్తోంది. అలాగే కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు సతీమణి పావని శుక్రవారం భూపతిపూర్‌లో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.

నిరంతరం మంచినీటి సరఫరా



ప్రజలతో సోమారపు సత్యనారాయణ

గోదావరిఖని: రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి 24గంటలు మంచినీటి సరఫరా చేస్తానని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. నగరంలోని ఎల్‌బీనగర్, తిరుమల్‌నగర్ ఏరియాల్లో శుక్రవారం ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఆరాటపడుతున్న వ్యక్తికి, అవినీతి, రౌడీయిజం కోసం ఆరాట పడుతున్న వ్యక్తులకు మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో తనకు మద్దతుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య, మాజీ మేయర్ జాలి రాజమణి, కుసుమ, పుష్పలత, రజిత, అశోక్, సురేశ్, వీరలింగం, భిక్షపత పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

రామగుండం: పట్టణంలోని మసీద్ ఎదుట శుక్రవారం ప్రార్థనలు ముగించుకొని బయటకు వస్తున్న ముస్లింలకు కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను గెలిపించాలని పార్టీ శ్రేణులు కరపత్రాలు పంపిణీ చేశారు. గ్యారంటీ పథకాల గురించి వివరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు హరిప్రసాద్, అప్పాసి శ్రీనివాస్ ఉన్నారు.

రామగిరి: మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆశీర్వదించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు కోరారు. శుక్రవారం మండలంలోని కల్వచర్ల, లొంకకేసారం, ఆదివారంపేట, నవాబ్‌పేట, బేగంపేట గ్రామాల్లో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. ఇంటింటా తిరుగుతూ ఆరు గ్యారంటీల గురించి ఓటర్లకు వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, రామగుండం కౌన్సిలర్ కొలిపాక సుజాత, నాయకులు కొలిపాక సారయ్య, కొట్టె సందీప్, కస్నూరి శ్రీనివాస్, రాచకొండ శంకర్, అనవేని శ్రీనివాస్, అనవేని మొగిళి, నాంసాని సందీప్, కాట రాజేందర్ గౌడ్, ఆర్ల రాజమొగిళి, మెట్టు ప్రభాకర్, కృష్ణమూర్తి, శ్రావణ్, దాసరి మనోజ్, హరీశ్ పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే గ్రామానికి చెందిన మంథని సారమ్మ మహిళా మండల కమిటీ కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. నాయకులు అల్లం కుమారస్వామి, కొలిపాక శంకర్, మొగిళి పాల్గొన్నారు.